# నేడు విద్యార్థులకు ఆటల పోటీలు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 5,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆర్యసమాజ్ భవన్‌లో సోమవారం విద్యార్థులకు ఆటా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహేష్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ నెల 8వ తేదిన అంతర్జాతీయ మహిళ దినోత్స వాన్ని పురష్కరించుకుని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రంగోళి, మ్యుజికల్‌చైర్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. 9వ తేదిన రైతు వేదికలో అంతర్జాతీయ మహిళ దినోత్స వ వేడుకలు నిర్వహించి భహుమతుల ప్రదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# శ్రీపెద్దమ్మ తల్లి జాతర

## - దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి



శామీర్‌పేటలోని శ్రీపెద్దమ్మ కాలనీ వద్ద శ్రీపెద్దమ్మ జాతరను పురస్కరించుకుని దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు,తదితరులు

**శామీర్‌పేట, మార్చి 5, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని (శ్రీపెద్దమ్మ కాలనీలో) ఉన్న శ్రీపెద్దమ్మ జాతర సందర్భంగ ఆలయాన్ని సందర్శించి రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం శామీర్‌పేటలోని శ్రీపెద్దమ్మ జాతర సందర్భంగ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీపెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రి మల్లారెడ్డి పాల్గొని శ్రీపెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముదిరాజ్ సంఘం నాయకులు మంత్రి మల్లారెడ్డిని ఘనంగ సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి పేర్కొంటూ శ్రీపెద్దమ్మ తల్లి అందరిని క్షేమంగ ఉంచాలని, ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. శ్రీపెద్దమ్మ తల్లి జాతర సందర్భంగ కల్యాణం నిర్వహించారు. ఆ తరువాత అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, గ్రామ ఎంపిటిసి సభ్యులు డి.సాయిబాబు, గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, గ్రామ వార్డుసభ్యులు డి.నవీన్ ముదిరాజ్, హేమలతసత్యనారాయణ, డి.శ్రీకాంత్‌గౌడ్, ఎండి ఇర్ఫాన్, మండల నాయకులు దాసరి బాబు, వంగ వెంకట్‌రెడ్డి, డి.శ్రీకాంత్‌గౌడ్, వంగ నర్సింహ్మారెడ్డి, మేడి రవి, రవీందర్, బి.నర్సింహ్మారెడ్డి, చాంద్‌పాష, మేడి భాస్కర్, పవన్‌ముదిరాజ్, బాల్‌రాం, పలువురు నాయకులు, భక్తులు, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సంక్షేమం కోసం సంఘ నేతలు కృషి చేయాలి

## -ఘట్‌కేసర్‌లో యాదవసంఘం ప్రారంభోత్సవం



ఘట్‌కేసర్‌లో యాదవసంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్

**ఘట్‌కేసర్, మార్చి 5, ప్రభాతవార్త:**
గొల్ల, కుర్మల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో నూతనంగా నిర్మించిన యాధవ సంఘం భవనానికి ఆదివారం ఆయన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి ప్రారంభోత్స వం చేశారు. ఈ సందర్భంగా యాదవలు ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం గొల్ల, కుర్మల కోసం అమలు చేస్తున్న పథకాలను మంత్రులు వివరించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిధులను శాలువా, పూలదండలు, జ్ఞాపికలతో సత్కరించారు. యాదవ సంఘం అధ్యక్షులు ఏల్పుల రామకృష్ణయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యాదవ ప్రజాప్రతినిధులు, నాయకులను, సంఘం సభ్యులను నిర్వహకులు సన్మానించారు. స్థలదాతలు స్వర్గీయ ఎస్‌బి.రాజయాదవ్, స్వర్గీయ భాగ్యలక్ష్మిల కుటుంబసభ్యులు అనిత, సబిత తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రాజ్యసభసభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, అంజయ్య యాదవ్, జైపాల్‌యాదవ్, జిహెచ్‌ఎంసీ బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు కట్టెల శ్రీనివాస్‌యాదవ్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఎల్‌బి నగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఈశ్వరమ్మ, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్ రావు, మండల గొర్రెకాపరుల సంఘం అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్, సర్పంచులు గణేశ్‌యాదవ్, అందెల హరీష్‌యాదవ్, పిఎన్‌బిసిఎన్ అధ్యక్షులు గాజుల వీరేందర్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరియాదవ్, సొసైటీ డైరక్టర్ గోపు బాల్‌రాజ్‌యాదవ్, మాజీ వార్డుసభ్యులు మామిండ్ల ముత్యాలుయాదవ్, యాదవ సంఘం ప్రధానకార్యదర్శి అంకం సురేశ్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు అబ్బసాని అంజయ్యయాదవ్, గోదా జ్ఞానేశ్వర్‌యాదవ్, ఉపాధ్యక్షులు శంకరయ్య, కృష్ణయాదవ్, మానుక కుమార్‌యాదవ్, గణేశ్‌యాదవ్, సలహాదారులు సత్యనారాయణయాదవ్, కోమురయ్యయాదవ్, లంబ సత్యనారాయణయాదవ్, కేశవ్‌యాదవ్, రాంచందర్‌యాదవ్, వివిధ కుల సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు తాండూరులో హోలీ సంబరాలు

## -హాజరుకానున్న ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి

**తాండూరు, మార్చి 5, ప్రభాతవార్త :**
రోహిత్ అన్న యువసేన ఆద్వర్యంలో ఈ నెల 7న మంగళవారం తాండూరులో పెద్ద ఎత్తున హోలీ సంబరాలు నిర్వహించనున్నట్లు యువసేన ప్రతినిధిలు ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు పట్టణంలోని భద్రేశ్వర దేవాలయ సమీపంలో తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గ స్థాయి తాండూరు, యాలాల, పెద్దెముల్, బషీరాబాద్ మండలాలకు సంబంధించి హోలీ వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 7వ తేదీ ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు డీజే సౌండ్‌తో హోలీ ప్రత్యేక పాటలు, రైన్ డ్యాన్స్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించి పెద్ద ఎత్తున యువకులు, ప్రజలు వేడుకల్లో పాల్గొనాలని కోరారు. గ్రామల నుండి జట్ల వారిగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని అతితక్కువ సమయంలో ఉట్టి కొట్టే జట్టుకు మొదటి బహుమతిగా రూ.50వేలు, రెండో బహుమతిగా రూ.25వేలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి పాల్గొని విజేతలకు నగదు క్యాష్ అందజేయనున్నట్లు వివరించారు. యువత చిందులతో రకరకాల రంగులతో వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు యువసేన నిర్వాహకులు వెల్లడించారు. ఈ వేడుకలకు యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఇంటి పన్నులు చెల్లించాలి



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో పన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రాములు

**మేడ్చల్, మార్చి 5. ప్రభాతవార్త :**
ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీల అభున్నతికి సహకరించాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్, మేడ్చల్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ రాములు కోరాడు. మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో ఆదివారం ఇంటి పన్ను, ఇతర పన్నుల బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరు మున్సిపాలిటిల్లోని ప్రజలు బకాయి ఇంటి పన్నుతో పాటు నల్లా బిల్లులు తదితర వాటిని వెంటనే చెల్లించాలన్నాడు. సంవత్స వర గడువు లోపె చెల్లించి సహకరించాలని లేని యెడల మున్సిపల్ ఆక్ట్ 1019 ప్రకారం చట్టరీత్యా తగిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీ సంక్షేమ సంఘ అభివృద్ధికి కృషి చేస్తా : ఎంపిపి

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 5, ప్రభాతవార్త:**
శ్రీ వేంకటేశ్వర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర నగర్ కాలనీ సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం ఆదివారం సంఘం అధ్యక్షుడు గుజ్జ రమేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ కాలనీవాసులు ఆఫీస్ భవనాన్ని, తదుపరి ఇండ్లు నిర్మించుకునేందుకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. కాలనీ చుట్టూ ప్రహారిగోడ నిర్మాణం, వీధి లైట్ల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పంచాయతీ తరపున కృషి చేస్తామని గ్రామ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు బీజేపీ నాయకుడు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు గుజ్జ రమేశ్, ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమౌళి, జాయింట్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, సలహాదారులు జయమ్మ, జహంగీర్, పవన్ కల్యాణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




అవుశాపూర్‌లో శ్రీ వేంకటేశ్వర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశానికి హాజరైన ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి.

# ధన రాజకీయాలను పారద్రోలాలి

## -డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

## -టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి



ఉద్దెమర్రిలో ఆది జాంబవ సేవా సంఘం 3వ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, స్థానిక మండల జడ్పీటిసి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న సర్పంచు వై.అనురాధరవీందర్‌రెడ్డి, ఆది జాంబవ సేవా సంఘం నాయకులు,పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు,యువకులు

**శామీర్‌పేట, మార్చి 5, ప్రభాతవార్త**
ధన రాజకీయాలను పారద్రోలాల్సిన అవసరం ఉందని, బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న స్వరాజ్యం అపుడే సాధ్యమవుతుందని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, స్థానిక మండల జడ్పీటిసి ఎస్.హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలో ఆది జాంబవ సేవా సంఘం 3వ వార్షికోత్స వ కార్యక్రమం జరిగింది. దీనికి ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయనతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్ఞానమాల కార్యక్రమం జరిగింది. ఆ తరువాత ఆది జాంబ వ వార్షికోత్స వ సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, స్థానిక మండల జడ్పీటిసి సభ్యులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బాబాసా హెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే వ్యవస్థలు సమతుల్యంతో నడుస్తాయని, బడుగు,బలహీన వర్గాలు సమాజంలో విద్య, ఉద్యోగాలలో సమాన అవకాశాలు పొందుతున్నారని అన్నారు. దేశంలో ధన రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని, ధన రాజకీయాలను అంత మొందించినపుడే న్యాయం జరుగుతుందని, అంబేద్కర్ స్ఫూర్తితో యువతలో చైతన్యం రావాలని ఆయన సూచించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మందాల స్వామి, గ్రామ సర్పంచు వై.అనురాధరవీందర్‌రెడ్డి, మండల వైస్‌ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచు డి.వెంకటేశ, మండల అధికార పార్టీ నాయ కులు ఎన్.విష్ణుగౌడ్, వై.రవీందర్‌రెడ్డి, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బుచ్చిరెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్, ఆది జాంబవ సేవా సంఘం అధ్యక్షులు రాజుగల్ల నర్సింహ్మా, నాయకులు నవీన్, సురేశ్, లక్ష్మణ్, వివిధ పార్టీల నాయకులు, పలువురు ప్రజాప్రతి నిధులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప రవాణా

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 5,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల అడవి నుంచి అక్రమ కలఫ రవాణ జరుగుతుంది. కొంత మంది అడవిలోని టెకు కలఫను అక్రమంగ తరలిస్తున్నారు. దీంతో అడవిలో గల చెట్లు మొత్తం హరించుకుపోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అడవి నుంచి అక్రమ కలఫ రవాణను హరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కానిస్టేబుల్‌పై హత్యాయత్నం కేసులో ముగ్గురికి జ్యుడీషియల్ రిమాండ్

**తాండూరు, మార్చి 5, ప్రభాతవార్త :**
కానిస్టేబుల్‌పై హత్యాయత్నానికి పాల్పడిన కేసులో తండ్రితో పాటు ఆయన ఇద్దరు కొడుకులను న్యాయమూర్తి ఆదేశాల మేరకు జ్యుడీషిల్ రిమాండ్‌కు రిమాండ్‌కు తరలించడం జరిగిందని తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సబంధించి సీఐ తెలిపిన వివరాలు.. తాండూరు పట్టణం సాయిపూర్‌కు చెందిన రాఘవేందర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. అయితే, గత ఏడాది డిసెంబరు 16వ తేదీన తాండూరుకు చెందిన బాతుల శ్రీను, అతని కుమారులు బాతుల శ్రీకాంత్, బాతుల శ్రీధర్‌లు కానిస్టేబుల్ రాఘవేందర్‌పై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. అంతేకాకుండా దాడికి సంబంధించి సీసీ కెమరాలో రికార్డు అయిన సాక్ష్యాలను తొలగించే క్రమంలో సమీపంలో ఉన్న సురేందర్‌రెడ్డికి చెందిన కారు షెడ్డును దహనం చేశారు. కానిస్టేబుల్‌పై దాడి, హత్యాయత్నంతో పాటు కారు షెడ్డును దహనం చేయడం ఘటనలో సాక్ష్యాలను సేకరించిన పోలీసులు కేసు విచారణ చేపట్టారు. అయితే, అప్పటి నుండి బాతుల శ్రీనుతో పాటు అతని కుమారులు శ్రీకాంత్, శ్రీధర్‌లు పరారీలో ఉన్నారు. సుమారు 80రోజుల తరువాత నిందితులు శనివారం కొడంగల్ న్యాయస్థానంలో లొంగిపోయారు. కేసు వివరాలను పరిశీలించి న్యామూర్తి నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు ఆదేశించారు. ఈ మేరకు తండ్రీ, కొడుకులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

# పేద ప్రజలకు సుస్థిర సంక్షేమ పాలనను అందిస్తాం

## ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి



పాదయాత్రలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

**కడ్తాల్,మార్చి 5 ప్రభాతవార్త :**
ఏఐసిసి నాయకులు రాహుల్‌గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని గడప గడపకు చేర్చేందుకు దాని కొనసాగింపుగా హాత్ సే హాత్ జోడో యాత్ర పాదయాత్ర కడ్తాల్ మండల వంపుగూడ, చల్లంపల్లి గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణలతో ఏఐసిసి సెక్రెటరీ చల్లా వంశీచంద్‌రెడ్డి నాయకులతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్‌రెడ్డి, నాయకులు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బిజెపి, టిఆర్ఎస్ అరాచక పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్, కేంద్రంలో నరేంద్రమోడీల నియంత పాలనను సాగిస్తున్నారని మండిపడ్డారు. ఈ రెండు ప్రభుత్వాలు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. జైపాల్ యాదవ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న సొంత గ్రామం చెల్లంపల్లి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ తొమ్మిదేళ్లలో రుణమాఫీ చేయలేదని, పంటలకు గిట్టుబాటు ధర కూడా ఇవ్వలేదని గ్రామ రైతులు మండిపడుతున్నారని అన్నారు. అలాగే డబుల్ బెడ్‌రూం, దళితులకు మూడెకరాల భూమి, విద్యార్థులకు నిరుద్యోగ భృతి ఇంకా చాలా హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. అలాగే కేంద్రం రోజు రోజుకు సిలిండర్ ధర, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. జోడో యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని అలాగే అర్హులైన ప్రజలందరికి ఇళ్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే సిలిండర్ గ్యాస్ ధర కేవలం రూ. 500లకే అందిస్తామని అన్నారు. ఇవేకాకుండా మరెన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రదీప్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యనాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, కో ఆప్షన్ మెంబర్ జంగీర్‌బాబా, సర్పంచ్ బాబాజీ, టౌన్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నాయకులు గణేష్, శేఖర్, జంగయ్య, మల్లేష్, గురిగల్ల లక్ష్మయ్య, అశోక్, సుధాకర్, కృష్ణయ్య, శ్రీను, రామకృష్ణ, బాల్‌రాజ్, హీరాసింగ్, క్యామరాజేష్, శ్రీకాంత్, తులసి రామ్, బోసురవి, ఇమ్రాన్, రమేష్, నరేష్, మహేష్, ప్రజలు పాల్గొన్నారు.

## దామరిగిద్దలోని దళితుల ఇండ్ల పక్కన గల

# శ్మశాన వాటికను తొలగించాలి

**-దళితులను అవహేళన చేస్తున్న బిసిలపై చర్యలు తీసుకోవాలి**
**-విద్యాశాఖ మంత్రి సబితారెడ్డికి దామరిగిద్ద గ్రామ దళితులు వినతి**



విద్యాశాఖ మంత్రి సబితారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దామరిగిద్ద గ్రామ దళితులు

**చేవెళ్ల మార్చి 5,ప్రభాతవార్త**
ఒకే..గ్రామం...ఒకే..స్మశానం అనే నినాదంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన స్మశాన వాటికను గ్రామస్తులు సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని,దామరిగిద్ద గ్రామంలోని దళితుల ఇండ్ల పక్కన గల స్మశానవాటికను తొలగించాలని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఆదివారం గ్రామానికి చేందిన దళితులు నగరంలోని మంత్రి సబితారెడ్డి నివాసంలో కలిసి తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు.అనంతరం ఎస్సీ కమీషన్ మాజీ సభ్యులు చిలుకమర్రి నర్సింహను కలిసి ఎస్సీ కాలనీలోని స్మశానంను తొలగించాని కోరారు. దామరగిద్ద గ్రామానికి ప్రభుత్వం వైకుంఠ దామంను మంజూరు చేసిందని, ప్రభుత్వం మంజూరు చేసిన స్మశాన వాటికలో అంత్యక్రియలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి కులం వారు వైకుంఠ దామంలోనే అంత్యక్రియలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైకుంఠ దామంలో ఎస్సీ కులానికి చేందిన వారి అంత్యక్రియలు చేస్తున్నామని, కాని బిసి కులానికి చేందిన వారు మాత్రం ఎస్సీ ఇండ్ల మంధ్య గల స్మశానంలో అంత్యక్రియలు చేస్తున్నారని తెలిపారు. వైకుంఠ దామంలో ఎస్సీ కులానికి చేందిన వారు అంత్యక్రియలు చేస్తున్నారని, వారు చేసిన స్దానంలో బిసి కులానికి చేందిన తాము ఏ విధంగా అంత్యక్రియలు చేస్తామని, చాలా కాలంగా ఎస్సీ కాలనీ పక్కన గల స్మశానంలోనే తాము అంత్యక్రియలు చేస్తామని, ఎరికి చేప్పుకుంటారో చేప్పుకోండంటూ బేదిరిస్తున్నాని పిర్యాదు చేశారు.ఎస్సీ కులానికి చేందిన వారి సమాదులు కింద బిసి కులానికి చేందిన తమ సమాదులు ఏలా పెట్టులామంటూ ఎస్సీలను చులకనగా చేసి మాట్లాడుతున్నారని పిర్యాదు చేశారు. ఎస్సీ కాలనీలోని స్మశాన వాటికను తొలగించి తమకున్యాయం చేయాలని కోరారు. ఎస్సీలను చులకగా చేసి కించపరుస్తున్న బిసిలపై కెసులు నమోదు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షుడు మాచన్‌పల్లి రామస్వామి, బాబు జగ్జీవన్‌రామ్ అద్యక్షుడు డప్పు రాజు, గ్రామానికి దళితులు కోరారు.

# తెలంగాణలో బిఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ తథ్యం : ఎమ్మెల్సీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, మార్చి5, ప్రభాతవార్త:**
పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే అభివృద్ధిలో దూసుకుపోయి దేశానికే గర్వకారణంగా నిలిస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం ప్రగతి దూసుకుపోతుందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత జరగనున్న మూడో దఫా సాధారణ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయంతో హ్యాట్రిక్ నమోదు చేసి వరుసగా మూడు సార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రికార్డును సృష్టిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల గ్రామాలకు చెందిన ప్రజలకు మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను నగరంలోని తన నివాసంలో అందజేశారు. మాడ్గుల మండలం ఈ. శివకు రూ. 24వేలు, బి. సువర్ణకు రూ. 45,500, కడ్తాల మండలం ఎక్వాయిపల్లికి చెందిన శాంతకు రూ. 16వేలు, కల్వకుర్తి మండలం జీడిపల్లికి చెందిన ఎస్. సునీతకు రూ. 16వేలు, తాండ్రకు చెందిన జి. గోవర్ధన్‌కి రూ. 18వేలు, వెల్దండ మండలం ఎంజి కాలనీ తాండాకు చెందిన ఆర్. పంతుకు రూ. 50వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. అంతేకాకుండా మాడ్గుల మండలంకు చెందిన పలు పార్టీల నాయకులు కసిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈసంధర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు తెలంగాణలోని ప్రతి గడపకు చేరుకుం టున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కులమత, ప్రాంతవర్గం లేకుండా రాష్ట్రంలోని అందరి మన్ననలను బిఆర్ఎస్ పార్టీ పొందుతుందని ఇదే క్రమం లో వచ్చే సాధారణ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలే బిఆర్ ఎస్ పార్టీకి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని కసిరెడ్డి వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని పరిశీలించిన సిపిఎం నాయకులు



**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిని స్థానిక ప్రజలతో కలిసి సిపిఎం సభ్యులు పరశిలించారు.ఈ సందర్భంగా ఖానాపూర్ గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 16,18,20లో గల 24 ఎకరాల పోరంబోకు గైరాన్ భూములను కొందరు భూస్వాములు వారసత్వంగా ఆధారం లేకుండా తప్పుడు పత్రాలు సమర్పించి కోర్టు ద్వారా పట్టా చేసుకోవం జరిగిందని ఈ విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మధుసూధన్ రెడ్డి,ఆమనగల్ డివిజన్ పార్టీ కన్వీనర్ కానుగుల వెంకటయ్య ,తలకొండపల్లి మండల సిపిఎం సెక్రెటరీ గుమ్మడి కురుమయ్య,మండల పార్టీ కన్వీనర్ పిప్పళ్ల శివశంకర్,సభ్యులు తొగరి పోచయ్యలతో కలిసి భూమిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాస్తవానికి భూమిలేని నిరుపేదలకు చెందాల్సిన భూమిని కొంతమంది పట్టాలు చేయించుకోన్నారని అదే విధంగా సర్వేనెంబర్ 145లో గల పది ఎకరాల 23 గుంటల భూమి కూడా భూస్వాములకు కాకుండా భూమిలేని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశార.ఇట్టి భూమి నిజమైన లబ్ధిదారులకు చెందాల్సిందని భూమిని సాధించుకోవడం కోసం స్థానికంగా భూ పోరాట కమిటీని 16 మందితో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.భూ పోరాట కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పెరుమాళ్ల సుధాకర్,జంతుక శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా పెరుమాళ్ల పవన్ ,పెరుమాళ్ల బాలు,కోశాధికారి పెరుమల్ల బాలరాజ్,సహాయ కార్యదర్శులుగా పెరుమాళ్ల వినోద్,పెరుమాళ్ల మహేష్,మిగిలిన వారు కమిటీ సభ్యులుగా కొనసాగనున్నారు.

## ఎల్లవేళలా ప్రజా సేవకు కృషి చేస్తాం : సబితా ఆనంద్



ఎన్నారం గ్రామంలో సబితా అనంద్ పౌండేషన్ ద్వారా సర్పంచు సావిత్రికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సబితా అనంద్

**కోట్‌పల్లి, మార్చి 5 ప్రభాతవార్త :**
ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామని సబితా అనంద్ పౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ మెతుకు అనంద్ అన్నారు. ఆదివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్నారం గ్రామంలో సబితా అనంద్ పౌండేషన్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో గ్రామాలలో సబితా అనంద్ పౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో పత్తి తూకం వేసే కార్మికులకు ఇన్ఫెక్షన్ సోకడంతో ఆకస్మిక చికిత్స చేయడం జరిగిందన్నారు. కోంత మందికి పత్తి తూకం వేసే వారికి ఇన్ఫెక్షన్ సోకి శరీరంపై మొత్తం దద్దుర్లు రావడం జరిగిందని వారికి వెంటనే మందులు ఇవ్వడం జరిగిందని ఈ శిబిరానికి గ్రామంలో నాలుగు వందల మంది ప్రజలకు వైద్య సేవలు అందివ్వడం జరిగిందని కోంతకి ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి తగు సూచనలు చేస్తూ మందులు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచు సావిత్రి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



క్రీడకారులను ఉద్యేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 5,(ప్రభాతవార్త):**
క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన చౌదరిగూడ ప్రిమియర్ లీగ్ 3 ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగ చూడాలని అన్నారు. ఓటమిని తట్టుకున్నవడే ముమ్ముందు గెలిచి చూపిస్తారని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. నేడు ఎంతో మంది క్రీడకారులు గ్రామీణ ప్రాంతాల నుంచి వెల్లిన వారేనని అన్నారు. పట్టుదల ఉంటె ఎంతటి అపజయాలైన విజయాలవుతాయని పెర్కోన్నారు. క్రీడాకారుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, పిఎసిఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి, డెరెక్టర్ జబ్బార్, కో ఆప్షన్ మెంబర్ నర్సింగరావు, రాములు, అక్రమ్, నాగరాజు, చంద్రబాబుగౌడ్, శివమౌళి, శ్రీధర్‌రెడ్డి, సత్యప్రమోద్‌రావు, బస్వరాజు,తదితరులు పాల్గోన్నారు.

## దేవరయాంజాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శామీర్‌పేట, మార్చి 5, ప్రభాతవార్త**
దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995-1996 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థులు ఆత్మీయసమ్మేళనాన్ని అంగరంగ వైభవంగ జరుపుకున్నారు. నాటి విద్యార్థులంత ఒకే వేధికకు చేరి నాటి జ్ఞాపకాలను స్మరించుకుని అందరు ఉత్సాహంగ గడిపారు. పూర్వపు ఉపాధ్యాయులు బాబిరెడ్డి, విజయ్‌కుమార్, ప్రమీల, వసంత, ఉమాదేవి, గౌరి లను ఘనంగ పూర్వ విద్యార్థులు సన్మానించి సత్కరించారు. నాటి పూర్వ విద్యార్థులు సుమారు 50మంది వరకు కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగ జరుపుకున్నారు.



.దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగిన దృశ్యం



బోరంచ పోచమ్మ తల్లిని దర్శించుకుంటున్న జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే దంపతుల దృశ్యం

## బోరంచ పోచమ్మను దర్శించుకున్న ప్రముఖులు

**మనూర్, మార్చి 5, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్య పూజలందుకుంటున్న శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే దంపతులు, వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు, నారాయణఖేడ్ నియోజకవర్గ ఇంచార్జి బాపు మల్‌శెట్టిలు వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ప్రముఖులను ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు బాపుమల్‌శెట్టి మాట్లాడుతూ రానున్న శాసన సభ ఎన్నికల్లో వైఎస్ఆర్‌టిపి అధికారాంలోకి రావాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పార్టీ విస్తరించేలా దీవించాలని తల్లిని వేడుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి జిల్లా ఉపాధ్యక్షులు గోవింద్ యాదవ్, నాయకులు మల్‌రెడ్డి, గణేశ్, నర్సింలు, శ్రీశైలం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



జడ్‌పిహెచ్‌ఎస్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయసమ్మేళనం జరుపుకుంటున్న దృశ్యం

**చౌటకూరు, మార్చి 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో విద్యను ఆర్జించిన విద్యార్థులు ఎక్కడెక్కడో స్థిరపడి 20 సంవత్సరాల తరువాత ఒక చోట చేరుకుని సంతోషంగా రోజులు వెల్లదీశారు. అప్పట్లో తమకు విద్యను అందించిన 20 మంది ఉపాధ్యాయులతో విద్యను అందుకున్న 70 మంది విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో చేరుకుని ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. విద్యను అందుకునే సమయంలో చేసిన చిలిపి చేష్టలు, జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉల్లాసంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మురలి క్రిష్ణా, దిగంబర్, నారాయణ, రామకృష్ణ, భీమ్ శంకర్, సర్వరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కురుమల సమస్యల పరిష్కారానికి కృషి

**-కురుమల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు**

**నాగల్‌గిద్ద, మార్చి 5, ప్రభాతవార్త:** కురుమలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికి అప్పుడు పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు కురుమ సంఘం నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్ కురుమ సూచించారు. ఆదివారం మండలంలోని పూసలపాడు గ్రామంలోని బీరప్ప ఆలయా న్ని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చేరుకు న్న ప్రభాకర్ కురుమను గ్రామస్థులు, కురుమలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేఖ సంతోష్, కురుమ సంఘం నాయకుఉలు బసవ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉసిరికపల్లిలో శ్రీ బీరప్పస్వామి కళ్యాణోత్సవం

**పాల్గొన్న సురేష్‌శెట్కార్, సంజీవరెడ్డి, నగేష్‌శెట్కార్**

**మనూర్, మార్చి 5, ప్రభాతవార్త:** మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో శ్రీ బీరప్పస్వామి జాతర మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ బీరప్పస్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవ కార్యక్రమానికి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్‌లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యులు రషీద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు ఘన సత్కారం

**సిద్దిపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త :**
గోవా పీసీసీ చీఫ్, హాత్ సే హాత్ జోడో తెలంగాణ ఇంచార్జి గిరీష్ చౌదనకర్, రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు చమల కిరణ్‌కుమార్‌రెడ్డిలు సిద్దిపేటకు విచ్చేసిన సందర్భంగా అదివారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపికృష్ణ, వహాబ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మైనార్టీ కమిషన్ సభ్యుడికి ఘన సన్మానం

**న్యాల్‌కల్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులుగా మాజీ మంత్రి స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు మహ్మద్ తన్వీ ర్‌ను ప్రభుత్వం నియమించడంతో ఎంపిపి ఉపాధ్యక్షులు మహ్మద్ గౌసో ద్దిన్ మర్యాద పూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఆది వారం జహీరాబాద్‌లోని మహ్మద్ తన్వీర్ నివాస గృహంలో గౌసొద్దిన్ తన్వీర్‌ను కలుసుకుని శుభాకంక్షలు తెలుపుతూ శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మహ్మద్ తన్వీర్‌ను రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యులుగా ప్రభుత్వం నియమించినందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావుకు, అందుకు సహకరించి మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలకు గౌసొద్దిన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మమ్మద్ రఫియొద్దిన్ తదితరులు ఉన్నారు.

## మెటల్‌కుంటలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**న్యాల్‌కల్, మార్చి 5, ప్రభాతవార్త:** మెటల్‌కుంట గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్య దర్శి పీటర్ రాజు ఆదివారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వ హించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పీటర్ రాజు మా ట్లాడుతూ గ్రామంలోని నాగులకట్ట నుంచి ఆంజనేయస్వావి ఆలయం వర కు 2లక్షల రూపాయలతో 4వందల మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పంచాయితీ వార్డు సభ్యులు, బిఆర్ ఎస్ నాయకులు ప్రవీన్, శరీష్, వెంకటేశ్, నరేందర్ బాబు, రాజ్‌రెడ్డి, జంగిలి జగన్నాథ్, శ్రీనివాస్, స్వామిదాస్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**సంగారెడ్డి టౌన్, మార్చి 5, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ రెండవ గేటు వద్ద గుర్తు తెలయని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు శనివారం సాయంత్రం గుర్తించారు. సం గారెడ్డి రూరల్ ఎస్ఐ కథనం ప్రకారం... బిక్షాటన చేసుకుంటూ జీవించే వ్యక్తి ఆకలితో, వడదెబ్బకు గురై మృతి చెంది ఉన్నట్లుగా గుర్తించామన్నా రు. మృతుడి ఒంటిపై బట్టలు లేకుండా పడిపోయి ఉన్నాడని, వయసు 55 నుంచి 60 సంవత్సరాల మధ్యలో ఉంటుందన్నారు. మృ తదేహానికి పోస్టుమార్టం నిర్వహించి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో శవాన్ని భద్రపర్చినట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తిస్తే సంగారెడ్డి రూరల్ ఎస్ఐ 8712656746, సంగారెడ్డి రూరల్ సిఐ 8712 65 6719లకు సమాచారం అందించాలని సూచించారు.



మాచిన్‌పల్లి హనుమాన్ దేవాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

## ఆలయ అభివృద్ధికి కృషి : ఎంపీ

**దౌల్తాబాద్,మార్చి 5 ప్రభాతవార్త :** శ్రీఅభయాంజనేయ ఆలయ అభివృద్దికి కృషి చేస్తానని మెదక్ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షలు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మాచిన్‌పల్లి -సీతారాంపల్లిలోని అభయాంజనేయ దేవస్థానంలో 365 రోజుల పాటు నిర్వహించిన హనుమాన్ చాలీసా మాగం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాగంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దట్టమైన అరణ్యంలో హనుమాన్ దేవాలయం ఉండటం భక్తులకు ఎంతో ప్రీతివంతమైందని అన్నారు.హనుమాన్ చాలీసా యాగం 365 రోజులు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు.మాచిన్‌పల్లి నుండి సీతారాంపల్లి హనుమాన్ దేవాలయం వరకు త్వరలో రోడ్డు వేయిస్తానని హామి ఇచ్చారు. ఆనంతరం బ్రైట్‌వే ఎండి సుభాష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎంపీ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాచిన్‌పల్లి గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, తిరుమలాపూర్ గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ లకు రూ.5 లక్షల చొప్పున మంజూరు పత్రాలను అందజేసారు. తిరుమలపూర్ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్సీ యాదవరెడ్డి, నాచగిరి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరిముదిరాజ్ లు సీతారాంపల్లి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి యాగంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, సీతారాంపల్లి హనుమాన్ దేవస్థానం ఆలయ చారిటబుల్ ట్రస్ట్, దేవాలయ కమిటీ చైర్మన్ గిరీష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రణం శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్,ద్విచక్ర వాహనం ఢీ.. వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట,మార్చి5,ప్రభాతవార్త :**
ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటనలో చిన్నశంకరంపేట మండలం రామాయపల్లి గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపిన కథనం ప్రకారం... ఎస్.కొండాపూర్ గ్రామానికి చెందిన దుర్గయ్య(57) కుచన్ పల్లిలోని విద్యుత్ ఉప కేంద్రంలో ఆపరెటర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం ఖాజాపూర్ గ్రామంలోని బందువుల ఇంటి వద్ద నిర్వహిస్తున్న శుభకార్యానికి ద్విచక్రవాహనంపై వెళ్లాడు. శుభకార్యాన్ని ముగించుకోని సాయంత్రం స్వగ్రామానికి తన వాహనంపై తిరిగివెళ్తున్న క్రమంలో రామాయపల్లి గ్రామ శివారు వద్దకు రాగానే దుర్గయ్య ద్విచక్రవాహనం అదుపుతప్పి శాలిపేట నుండి ఖాజాపూర్ వైపునకు వెళ్తున్న ట్రాక్టర్‌ను బలంగా ఢీ కోట్టాడు. దీంతో అతని తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తిసుకోని విచారిస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

**హెల్మెట్ దరించండి : ఎస్ఐ సుభాష్‌గౌడ్**

ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్‌ను ధరించి ద్విచక్రవాహనం నడిపించాలని, పలు మారులన అవగాహన కల్పించినప్పటికి కొందరు వాహన చోదకులు పెడ చెవిన పెడుతున్నారని, పోలీసులు చలానాలు వేస్తారనే భయంతో హెల్మెట్‌లు ధరించ వద్దని, మి కోసం, మిమ్మల్నే నమ్ముకోని, మి ఇంటి వద్ద ఎదురుచూస్తున్న కుటుంబసభ్యుల కోసమైన హెల్మెట్‌లు ధరించాలని ఎస్ఐ కోరారు. వాహనాలకు తప్పని సరిగా బీమా చేయించాలని, ప్రమాదం సంభవించినప్పుడు బీమా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తీగుల్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న పూర్వ విద్యార్థులు

**జగదేవ్‌పూర్, మార్చి 5 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 1996-97 సంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒకరినొకరు బాగోగులు అడి సుఖసంతోషాలను పంచుకున్నారు. చదువుకున్న రోజులను నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయులతో కలిసి ఆనందంగా గడిపారు. అదేవిధంగా తమకు విద్యాబోధన చేసిన పలువురు ఉపాధ్యాయులు, స్నేహితులు మృతిచెందడంతో వారిని గుర్తుచేసుకొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు ఘనంగా శాలువాలతో సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువే సమాజానికి పరిచయం చేస్తుందని, తాము విద్యాబోధన చేసిన విద్యార్థులు ప్రస్తుతం ఏదో ఒక స్థాయిలో ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు, ఉపాధ్యాయులు ప్రభాకర్‌శర్మ, జయరాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింహ్మాచారి, సోమేశ్వర్, రాములుగౌడ్, బాల్‌రెడ్డి, తూప్రాన్ జెడ్‌పిటిసి శోభారాణి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మను దర్శించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే

**జగదేవ్‌పూర్, మార్చి 5 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ పూజారులు, సిబ్బంది వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో అమ్మవారి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు శ్రీ కొండపోచమ్మ అమ్మవారి దయతో పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్థిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, పూజారులు గర్నెపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శనగల కొనుగోలుకేంద్రం ప్రారంభం

**జగదేవ్‌పూర్, మార్చి 5 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు శనగల కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, అధికారులు, రైతులు హాజరుకావాలని కోరారు. వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద ఏర్పాటు చేసే కొనుగోలుకేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నాచగిరి బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించిన మంత్రి

**వర్గల్, మార్చి 5 (ప్రభాతవార్త):**
వర్గల్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నాచగిరి లక్ష్మీనృసింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 11వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలతో పాటు గోడపత్రికలను ఆదివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్‌పి చైర్మన్ రోజారాధాకృష్ణశర్మ, రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, ఆలయ ఈఓ కట్ట సుధాకర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, ఆలయ వేదపండితులు, అర్చకులు,పాల్గొన్నారు.

## ఈస్ట్ గాంధీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి



నాగారం మున్సిపాల్టీ పరిధిలోని 15వ వార్డులో కమ్యూనిటీ హాల్ భవనంను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి,పాల్గొన్న మున్సిపల్ చైర్మన్,వైస్‌చైర్మన్, కౌన్సిలర్స్, తదితరులు

**కీసర, మార్చి 5, ప్రభాతవార్త**
నాగారం మున్సిపాల్టీ పరిధిలోని ఈస్ట్ గాంధీనగర్ కాలనీకి చెందిన స్థలంలో కాలనీవాసుల, దాతల సహాయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఆదివారం కీసర మండల నాగారం మున్సిపాల్టీలోని 15వ వార్డులో దాతల చేయూతతో సుమారు 13లక్షల రూపాయలతో నిర్మించుకున్న కమ్యూనిటీహాల్ భవనాన్ని కాలనీవాసుల పిలుపు మేరకు మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅథితిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కె.చంద్రారెడ్డి, వైస్‌చైర్మన్ మల్లేశ్‌యాదవ్, స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఆదం షఫీ, మాజీ ఎంపిటిసి స్వప్న, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తేల శ్రీధర్, నిమ్మల శ్రీను, శ్రీకాంత్‌యాదవ్, సాయినాథ్‌గౌడ్,, ఈస్ట్ గాంధీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సభ్యులు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. దీనిలో కాలనీ అధ్యక్షులు నాంచారి కృష్ణారెడ్డి, శ్రావణ్, లింగారెడ్డి, జస్వంత్‌సింగ్, మూర్తి, ప్రభాకర్, మాజీ వార్డుసభ్యులు కిలాం శ్రీనివాస్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



దమ్మాయిగూడ మున్సిపాల్టీకి చెందిన బి.రమేశ్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసిన కౌన్సిలర్ ఎన్.సుజాతశ్రీనివాస్

**కీసర, మార్చి 5, ప్రభాతవార్త**
దమ్మాయిగూడ మున్సిపాల్టీ నివాసి బి.రమేశ్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు కావటంతో లబ్దిదారులు బి.రమేశ్‌కు స్థానిక కౌన్సిలర్ నాగాయపల్లి సుజాతశ్రీనివాస్ చెక్కును అందజేశారు. ఆదివారం కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధికి చెందిన బి.రమేశ్‌కు ఆరోగ్య సేవల కోసం సిఎం రిలీఫ్ ఫండ్ 55వేల రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు కావటంతో కౌన్సిలర్ చెక్కును అందజేశారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు.



ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధభారత్ సంస్థ ఆధ్వర్యంలో 99వ వారం నిత్యపూల కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న బాలయ్య,శ్రీనివాస్ తదితరులు
ఘట్‌కేసర్ ప్రభాతవార్త :

## సంగారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి

**సంగారెడ్డి మున్సిపాలిటి, మార్చి 5, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి శంకర్, దోమల విజయ్ కుమార్, విక్రమ్, బిక్షపతి, కసని వాసు, చిన్నలు ఆరోపించారు. ఆదివారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయకులు మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ సంగారెడ్డిలో కాకుండా హైద్రాబాద్‌లో ఉంటే సంగారెడ్డిలో పాలన ఎలా సాగుతుందని వారు ప్రశ్నించారు. చైర్మన్ బంధువులు అన్నీ తామై పనులు చేయించుకుంటు న్నారని విచారం వ్యక్తం చేశారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 384 మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేయాల్సి ఉండగా 3వందల నుంచి 320 మంది వరకు మాత్రమే పనులు చేస్తు మిగతా వారు పని చేయకుండా ఇంట్లో కూర్చుని నెల నెల జీతాలు మాత్రం అందుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే తంతు సాగుతున్నా అదిగే నాథులు లేక అవినీతి మూడు పూవులు ఆరు కాయలుగా యదేశ్చగా సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ నాయికోటి రమేష్, 21వ వార్డు కౌన్సిలర్ మందుల నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కార్మికులు ఎవరెవరు ఎక్కడ పనిచేస్తున్నారో నిజనిర్ధారణ చేయాల్సిన అవసరం జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్‌లపై ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించకుంటే విజిలెన్స్ కమిటీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## కిటకిటలాడిన మల్లన్న ఆలయం

**కొమురవెల్లి, మార్చి 5, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రానికి 7వ అదివారం భక్తులు భారీగా తరలి రావడంతో మల్లన్న అలయం కిటకిటలాడింది. కరీంనగర్, వరంగల్ తదితర పూర్వపు జిల్లాల నుంచి భక్తులు వేలా సంఖ్యలో మల్లన్న సన్నిధికి తరలివచ్చి స్వామి వారిని దర్శించు కున్నారు. ట్రాక్టర్లు, ఆటోలతో పాటు ఆర్టీసి బస్సుల్లో భక్తులు వేలా సంఖ్యలో తరలిరావడంతో క్షేత్రంలోని పార్కింగ్ స్థలాలు వాహనాలతో నిండి పోయాయి. స్వామి వారి క్షేత్రానికి వచ్చిన భక్తులు మల్లన్న స్వామి.. మమ్మెలు స్వామి అని చేసిన నినాదాలతో స్వామి వారి అలయం మార్మోగింది. స్వామి వారి దర్శనంతో భక్తులు పులకరిం చిపోయారు. శనివారం రాత్రి నుంచే భక్తులు తరలివచ్చారు. భక్తులు కోనేటిలో పవిత్ర స్నానాలు అచరించి క్యూలైన్ ద్వారా స్వామి వారి అలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. 7వ అదివారం సందర్భంగా స్వామి వారిని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జనగామ, మెట్‌పల్లి ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజు, బిఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ తదితరులు స్వామి వారిని దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలయ ఈవో బాలాజీ, అలయ పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి దగ్గరుండి తగు ఏర్పాటు చేశారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమ కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

## హోంశాఖ మంత్రి మహమూద్ అలీ



రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీని చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ,డివిజన్ల అధ్యక్షులు కలిసినప్పటి చిత్రం

**చార్మినార్,మార్చి 5 ప్రభాతవార్త :**
అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ ఆధ్వర్యంలో పలువురు డివిజన్ల అధ్యక్షులు,నాయకులు రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీని కలిశారు.మహ్మద్ సలావుద్దీన్ లోధీ చార్మినార్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి మంత్రి మహమూద్ అలీకి వివరించారు.ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ మాట్లాడుతూ పాతబస్తీకి చెందినపలువురు బెంగాలీలు,వాల్మీకి సమాజ్‌కు చెందిన పలువురు హోంశాఖ మంత్రి మహమూద్ అలీ సమక్షంలో త్వరలో బిఆర్ఎస్‌లో చేరనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివి జన్ల అధ్యక్షులు టి.రవీశ్వరరావు,మహ్మద హమేర్,బెంగాలీ సమాజ్ ప్రతినిధులు క్రిష్ట మల్లిక,దీపాదాస్,గీతాఘోష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యా విధానాన్ని జాతీయం చేయాలి

**సైఫాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజులను దండుకుంటున్న కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విద్యా సంస్థలు ర్యాంకుల కోసం విద్యార్థులను మానసికంగా హింసించడం వల్లనే ప్రతి ఏడాది వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అయిన సిఎం కెసిఆర్ గుండె కరగడం లేదని, చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఆదివారం తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన బిసి విద్యార్థి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థలతో కుమ్ముకై భాగస్వామ్యలైనారని అందువల్లనే ఆ సంస్థలపై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గత మూడేళ్ళ నుంచి ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల రీయంబర్స్ మెంట్ చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థుల చదువులు మానేసి వేరే పనులు చేసుకుంటున్నారని, విద్యార్థులను చదువులకు దూరం చేసేందుకు బర్రెలు, గొర్రెలు, చేప పిల్లలు పంపిణీ చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. విద్యను జాతీయం చేయాలని ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. వారంపదిరోజుల్లోగా ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే సహించేది లేదని సిఎం కుర్చి కోసం ఉద్యమిస్తామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. అనంతరం ఆయన తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గిడుగు మహేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయితేజను నియమించారు. వారం రోజుల్లో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, నాయకులు విక్రమ్‌గౌడ్, గుడూరు భాస్కర్, బడెసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయ్...ఎంజాయ్..!

- జల్సాల కోసం తప్పుడు మార్గాలవైపు యువత
- వసతి గృహాల్లో ఉంటూ లావాదేవీలు
- మత్తుముఠాల ఉచ్చులో పడి జైలుపాలవుతున్న వైనం
- మత్తు సేవిస్తూ నేరాలకు పాల్పడుతున్న వైనం



**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త**
ఉన్నత చవుదువుల కోసం కొందరు..ఉద్యోగాల కోసం మరికొందరు..ఇలా నగరానికి వచ్చేవారి సంఖ్యనానాటికి పెరిగిపోతుంది. కుటుంబాన్ని ఆదుకోవాలని లక్ష్యంతో వచ్చినవారు కొందరు విద్యార్థులు ఒంటరి జీవితాలను వసతిగృహాల్లో గడుపుతున్నారు.ఇలా ఉంటున్న యువకులను, విద్యార్థులను కొందరు గంజాయి, మారకద్రవ్యాల వ్యాపారులు చీకటి వ్యాపారాలకు వినియోగించుకుంటున్నారు. గ్రేటర్ పరిధిలో చాలా వసతి గృహాల్లో పలువురు విద్యార్థులు, నిరుద్యోగులు ఉంటున్నారు.వీరి ఆర్థిక అవసరాలను తెలుసుకుని వారి వ్యాపారలావాదేవీలకు వాడుకుంటున్నారు. గంజాయి, విదేశీ మద్యం వంటివి ఒకచోటు నుంచి మరొక చోటికి సరఫరా చేసేందుకు వీరిని వినియోగించుకుంటున్నారు. గంజాయి బ్యాగ్‌ను ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి తరలిస్తే రూ.3వేల నుంచి 5వేల వరకు ఇస్తున్నారు.ఇలా నెలకు నాలుగైదు సార్లు ఈకార్యకలాపాలకు పాల్పడుతూ డబ్బును ఆర్జిస్తున్నారు. ఇలా వచ్చిన ఆదాయాన్ని జల్సాలకు వినియోగిస్తూ వక్రదారి పడుతున్నారు.అలాగే పలువురు విద్యార్థులు గంజాయి రుచి చూసి దానికి బానిసై పోతున్నారు. ఉన్నత చదవులకోసం నగరానికి వచ్చి గంజాయి ముఠాల ఊబిలో చిక్కుకుని జైలుపాలవుతున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నారు. తమ పిల్లలు ఇలాంటి ఉచ్చులో చిక్కుకుంటున్నారని చాలామంది తల్లిదం డ్రులకు తెలియదు. పోలీసులకు చిక్కి కేసులపాలయ్యాక వెలుగులోకి వస్తున్నాయి.

### పార్టీల పేరుతో వల..

కొందరకు స్నేహితుల ద్వారా కొత్తవారిని పరిచేయం చేసుకుని విందులు వినోదాల పేరుతో పార్టీలకు ఆహ్వానిస్తున్నారు. ఇలా రెండు మూడు సార్లు వీరితో పరిచయం పెరిగిన తర్వాత ఆర్థిక అవసరాలున్న వారిని చీకటి వా ్యపారానికి ఉపయోగించుకుంటున్నారు. ఆమీర్‌పేట్, కూకట్‌పల్లి, మైత్రీవనం, చైతన్యపురి, దిల్‌షుక్‌నగర్,ఆర్టీసీ క్రాస్‌రోడ్ వంటి ప్రాంతాలకే ఒప్పుప్పుడు హాస్టళ్లు పరిమితమయ్యేవి. ప్రస్తుతం దాదాపు నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఇళ్లను వసతిగృహాలకు అద్దెకు ఇచ్చేస్తున్నారు. దీంతో ఎవరికీ అనుమానం రాకుండా ఉండే ప్రాంతాల్లోని హాస్టళ్లలోనే గంజాయి ఎగుమతి దిగుమతులకు స్థావరంగా వినియోగిస్తున్నారు. దిల్‌షుఖ్‌నగర్, షేక్‌పేట్, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో వసతి గృహాల్లో ఉంటున్న పలువురు విద్యార్థులు ఆబ్కారీశాఖ దాడుల్లో దొరికారు. వీరు ఉన్నత చదువులకోసం నగరానికి వచ్చినట్లు దర్యాప్తులో తేలింది.పలువురు విద్యార్థులకు మత్తుకు బానిసై నేరాలకు పాల్పడుతున్నారు.

### కేసుల్లో చిక్కుకుంటున్నారు...

గ్రేటర్ పరిధిలో విదేశీమద్యం, గుటా ్క,గంజాయి వంటి నిషేదిత వస్తువుల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.గంజాయి,గుట్కా వంటి వాటిని ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి దిగుమతి అవుతుంది. ఇక్కడకు వచ్చిన వాటిని ఆకర్షనీయంగా ప్యాకింగ్ చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈవిషయంపై పోలీసులు పలు ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు నిరంతరం చేస్తున్నారు. గత కొన్ని నెలల్లో వందలాది మందిని పట్టుకున్నారు. వీరిలో ఎక్కువ మంది విద్యార్థులు, నిరుద్యోగులే ఉండటాన్ని చూసి అధికారులు విస్తుపోతున్నారు. అయితే వీరు దొరికి వెంటనే వారి వెనుక ఉండే కీలక వ్యక్తులు జాగ్రత్త పడుతున్నారు. తమకు ఎటువంటి సంబంధం లేనట్లు తప్పించు కుంటున్నారు.దీంతో విద్యార్థులు, నిరుద్యోగులపై కేసులు నమోదువుతున్నాయి. నగరంలో ఒంటరిగా ఉంటున్న పిల్లలపై తల్లిదం డ్రులు కాస్త దృష్టి పెట్టాలని అధికారులు సూచిస్తున్నారు.



## మెట్రోరైల్ ఎండి ఎన్‌విఎస్.రెడ్డికి సీఈవో ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రదానం



సీఈవో ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంటున్న హైదరాబాద్ మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఎస్.రెడ్డి

**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:**
అనేక ప్రముఖ పారిశ్రామికవేత్తలు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో సభ్యులుగా ఉన్న సీఈఓ క్లబ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బెంగుళూరులో జరిగిన 'గో బియాండ్-2023' రిట్రీట్‌లో ప్రతిష్టాత్మక 'సోషల్ (ఇంపాక్ట్) సీఈవో ఆఫ్ ది ఇయర్ అవార్డును హైదరాబాద్ మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఎస్.రెడ్డి అందుకున్నారు. ఈ అవార్డును ప్రముఖ పారిశ్రామికవేత్త థైరోకేర్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆరోగ్యస్వామి వేలుమణి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్(పీపీపీ) విధానంలో ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే ప్రాజెక్టును వినూత్నరీతిలో అమలు చేసి, హైదరాబాద్‌లోని ప్రయాణ సంస్కృతిపై ఎన్‌విఎస్.రెడ్డి చేసిన సామాజిక ప్రభావాన్ని గుర్తించిన నిర్వాహక సంస్థ వివిధ రంగాలలో దేశానికి ఆయన చేసిన సేవలను ప్రశంసించింది. 40ఏళ్ళకుపైగా తన సుదీర్ఘ కెరీర్‌లో నిర్వహించిన పదవులలో ఆయన చూపిన అంకితభావాన్ని ప్రశంసించింది. ఈ అవార్డు ఎంపికలో ప్రాజెక్టు రూపకల్ప, నిర్వహణ సామర్థ్యాలను, ఇంజనీరింగ్ ఆర్థిక ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలను, ఓపెన్ మెయిండెడ్ విధానాన్ని, కవితా నైపుణ్యాన్ని ఎన్‌విఎస్.రెడ్డిలో ఉన్న బహుముఖ కారణాలుగా సంస్థ పేర్కొంది. ఇదే కార్యక్రమంలో ప్రగతి ప్రింటర్స్ అధినేత 'ఇండస్ట్రీయలిస్ట్ ఆఫ్ ది ఇయర్' లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు.

## మందు బాబులకు షాక్

### రెండు రోజులు వైన్స్ బంద్

**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త :** నగరంలో ఈనెల 6వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 8వ తేదీ ఉదయం 6 గంటల వరకు మద్యం షాపులను మూసివేయనున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహన్ తెలిపారు. హోలీ పండుగను దృష్టిలో పెట్టుకుని వైన్స్‌షాపులను మూసివేయించనున్నట్లు వెల్లడించారు. శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పండుగ సందర్భంగా షాపులు మూసివేయాలని వైన్స్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మందు తాగి బహిరంగ ప్రదేశాల్లో గొడవలను సృష్టిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోలీ సందర్భంగా ప్రతి ఏడాది నగరంలో మద్యం షాపులు ఓపెన్ చేసుకునేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం తెలిసిందే. మద్యం షాపులను మూసివేయాల్సిందిగా యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు.

# యాంటీబయాటిక్స్ అతి వాడకంతో అనర్థాలు

- -చిన్నాచితకా రోగానికి యాంటీబయాటిక్స్
- -దీని వాడకంవల్ల నిజంగా జబ్బు నివారణకు
- -మందులు పనిచేయవంటున్న నిపుణులు
- -వ్యాధినిర్ధారణ సరిగా చేశాకే సూచించాలి
- -వైద్యులకు ఐసీఎంఆర్ మార్గదర్శకాలు



**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త**
ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల జలుబు, జ్వరంవంటి వాటి బారిన పడుతున్న వారు దాదాపు అన్ని ఇళ్లలో ఉంటున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటివి రాగానే నేరుగా మందుల దుకాణానికి వెళ్లి యాంటిబయాటిక్స్ తీసుకోవడం ఇటీవల కాలంలో మామూలైపోయింది. కొద్దిపాటి జ్వరం వచ్చినా, గొంతులో నొప్పిగా అనిపించినా వెంటనే యాంటీబయాటిక్స్ వాడటం చాలా మందికి ఉన్న అలవాటు. కొందరు వైద్యులూ వీటిని సూచిస్తున్నారు. ఇకపై అలా చేయొద్దని భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) పేర్కొంది. ఇలా ఇష్టారాజ్యంగా వాడితే యాంటీబయాటిక్స్ అసలు పనిచేయడమే మానేస్తాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు సమర్థ చికిత్స అందించడానికి కనుగొన్న దివ్య ఔషధాలే యాంటిబయాటిక్స్. కొన్ని రకాల వ్యాధుల వల్ల వచ్చే తీవ్రమైన దుష్ఫలితాలను తగ్గించడంలో ఇవి సమర్థంగా పనిచేస్తాయి. ప్రస్తుతం కొన్ని రకాల బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయాటిక్స్ పనిచేయడం లేదు. దీన్నే వైద్య పరిభాషలో యాంటీబయాటిక్ నిరోధకత అంటున్నారు.యాంటీబయోటిక్స్‌ను అతిగా వాడటమే దీనికి ప్రధాన కారణం. అవసరం ఉన్నా లేకున్నా యాంటీబయాటిక్స్‌ను వాడటం వల్ల వాటికి లొంగని బ్యాక్టీరియా ఇంకా వృద్ధిచెందుతోంది.రోగులకు యాంటీబయాటిక్స్‌ను సూచించడంలో కాస్త సంయమనంతో వ్యవహరించాలని వైద్యులకు భారత వైద్య పరిశోధన మండలతి (ఐసీఎంఆర్) సూచించింది. వాతావరణ మార్పుల వల్ల వచ్చిన న్యూమోనియాకు అయిదు రోజులు, ఆస్పత్రిలో వచ్చే న్యూమోనియాకైతే ఎనిమిది రోజుల పాటు యాంటీబయాటిక్స్ వాడాలని ఇటీవల ఐసీఎంఆర్ తాజా మార్గదర్శకాల్లో చెప్పింది.

తుమ్మినా దగ్గినా నీరసమున్నా ఆయాసమున్నా వొళ్ళు నొప్పులు వైరల్ జ్వరం ఏదైనా ఒక్కటే మందు.. యాంటీబయాటిక్. ఇలా చిన్నాచితకా రోగానికి యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా వాడటం చాలామందికి అలవాటై పోతుంది. చివరి అస్త్రంగా వాడాల్సిన వాటిని తొలిదశలోనే వాడేస్తున్నారు. వైద్యులు సూచించక పోయినా కొందరు సొంతంగా వాడుతున్నారు. ఇది ఆందోళన కలిగించే అంశమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా ఇష్టారాజ్యంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల నిజంగా అవసరమైనప్పుడు వాడినా అవి పనిచేయని పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంటే అప్పటికే మనుషుల్లో వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ క్రిములకు యాంటీబయాటిక్స్‌ను తట్టుకునే శక్తి (యాంటీబయాటిక్స్ రెసిస్టెన్స్) వచ్చి ఉంటుందన్న మాట. వ్యవసాయ పంటలకు విచ్చలవిడిగా పురుగుమందులను (యాంటిబయాటిక్స్) చల్లుతున్నారు. అధిక పాల ఉత్పత్తి కోసం పాడి పశువులకు ఇంజెక్షన్‌లు (యాంటీబయాటిక్స్) ఇస్తున్నారు. ఈ విధమైన ఆహారం, పాలు తీసుకోవడం ద్వారా అప్పటికే మానవ శరీరంలో అధిక శాతం యాంటీబయాటిక్స్ ఉంటున్నాయని అధ్యయనాలు స్పష్టం చేస్తుండటం గమనార్హం. వాస్తవానికి దేశంలోని చాలా కాంబినేషన్ యాంటీబయాటిక్స్‌ను వాడొద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. రెండు మూడురకాలకు చెందిన యాంటీబయాటిక్స్‌ను కలిపి (కాంబినేషన్) వాడటం సరైందికాదని పేర్కొంది. కాంబినేషన్ మందులను కుష్టు, క్షయ వంటి వ్యాధులకు వాడాలి కానీ మన వద్ద చిన్న చిన్న రోగాలకు కూడా కాంబినేషన్ ఔషధాలు వాడుతున్నారు. ఒకటి అవసరమైనచోట రెండు వాడటం వల్ల కూడా ఆ మందు పనిచేయని పరిస్థితి వస్తుంది. అయినా కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా మార్కెటింగ్ చేసుకుంటున్నాయి. ఔషధ నియంత్రణలో ఉన్న లోపాలను ఆధారం చేసుకొని దందా నిర్వహిస్తున్నాయి. అమ్ముడవుతున్న యాంటీబయాటిక్స్‌లో 90 శాతం ప్రైవేటు ఆసుపత్రులు, ప్రాక్టీషనర్‌లు రాస్తున్నవేనని అధ్యయనం తేల్చి చెప్పింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా అధ్యయనం ప్రకారం మన దేశంలో మాంసం, పాలు, పాల పదార్థాలు, గుడ్లు, వివిధ రకాల పంటల (ఆహార పదార్థాలు) వినియోగం ద్వారా 80 శాతం యాంటీబయాటిక్స్ మానవ శరీరంలోకి వెళ్తున్నాయని తేల్చింది. చర్మానికి సంబంధించిన ఇన్ఫెక్షన్‌లు బ్లడ్ ఇన్ఫెక్షన్‌లుగా మారితే అక్కడున్న పెన్సిలిన్‌కు సంబంధించిన యాంటీబయాటిక్‌కు లొంగని పరిస్థితులు 65 శాతం ఉంటున్నట్లు తెలిపింది. దీంతో డోసు ఎక్కువున్న యాంటీబయాటిక్స్ వాడాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. అలాగే ఉదర ఇన్ఫెక్షన్ బ్లడ్ ఇన్ఫెక్షన్‌గా మారితే 85శాతం ఉంటున్నట్లు పేర్కొంది. యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా వాడటానికి ఇన్ఫెక్షన్‌లే ప్రధాన కారణం. ఇప్పటికే 54శాతం ఇళ్ళల్లో శుచీ శుభ్రత పాటించడం లేదు. సబ్బుతో చేతిని కడుక్కోలేని స్థితి ఉన్న ఇళ్ళు 32 శాతం ఉన్నాయి. నీటి వసతి లేని ఆసుపత్రులు 6 శాతం ఉన్నాయి. పారిశుద్ధ్యం సరిగా పాటించని ఆసుపత్రులు 22 శాతం ఉన్నాయి. వ్యర్థాలను సరిగా నిర్వీర్యం చేయని ఆసుపత్రులు 27 శాతం ఉన్నాయి. ఇలాంటి కారణాల వల్ల ఇన్ఫెక్షన్‌లు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది.యాంటీబయాటిక్స్ వాడకాన్ని తగ్గించేలా, ఇన్ఫెక్షన్ రాకుండా చూసేలా ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు.

# ఎల్బీస్టేడియంలో సానియా మీర్జా ఫేర్‌వెల్ మ్యాచ్

- -జర్నీ మొదలుపెట్టిన చోటే ముగించిన సానియా
- -భావోద్వేగానికిలోనై కంటతడి పెట్టిన టెన్నిస్ క్వీన్



**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త**
కొద్ది రోజుల క్రితం ప్రొఫెషనల్ టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పిన సానియా మీర్జా ఫేర్‌వెల్ మ్యాచ్‌లో పాల్గొంది. సింగిల్స్ విభాగంలో రోహన్ బోపన్నతో జరిగిన ఈ మ్యాచ్‌లో సానియా విజయం సాధించింది. క్రీడాకారిణిగా ప్రయాణాన్ని మొదలుపెట్టిన చోటే తిరిగి ముగించింది టెన్నిస్ స్టార్ ప్లేయర్ సానియా మీర్జా ఆదివారం ఎల్బీస్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆమె భావోద్వేగానికి లోనైంది. 20 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకుంటూ కంటతడి పెట్టింది.ఈ సందర్భంగా సానియా కొడుకు 'అమ్మ గ్రేట్' అంటూ తన ప్రేమను వ్యక్తం చేయడంతో స్టేడియం మొత్తం హర్షధ్వానాలు మార్మోగింది. తాను ఓనమాలు నేర్చుకొన్న ఎల్బీ స్టేడియంలో స్థానిక అభిమానుల కేరింతలు, చప్పట్ల మధ్య వీడ్కోలు మ్యాచ్‌లో హుషారుగా ఆడింది.కాగా సానియాకు చివరి మ్యాచ్ కావడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో ఎల్బీ స్టేడియానికి తరలివచ్చారు. చప్పట్లు, కేరింతలతో సానియాను ఉత్సాహపరిచారు. సినీ హీరో దుల్కర్ సల్మాన్‌తో పాటు రాష్ట్ర మంత్రులు కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్ తదితర పలువురు ప్రముఖులు ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

### ఇక భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దేందుకే నా సమయం: సానియా మీర్జా

సానియా మీర్జా ఆదివారం మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. బ్యాడ్మింటన్ తరహాలో టెన్నిస్‌లోనూ సమర్థమైన వ్యవస్థ నిర్మితం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఇక భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దడం కోసం తన సమయాన్ని వెచ్చిస్తానని ఆమె చెప్పారు. 'వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి పాలనలో భాగస్వామిని కావాలనుకొంటున్నా, సినిమా రంగంవైపు అడుగులు వేయాలని అనుకోలేదు. బాలీవుడ్ అవకాశం వచ్చినా తిరస్కరించానని' మీర్జా వెల్లడించింది. తన కుమారుడు ఇజాన్‌కు బ్యాడ్మింటన్ అంటే ఎంతో ఇష్టమని చెప్పింది. వింబుల్డన్ జూనియర్ చాంపియన్‌షిప్ నెగ్గి తొలిసారి ఇక్కడకు(హైదరాబాద్) వచ్చినప్పుడు లభించిన అపూర్వ స్వాగతం తన జీవితంలో మరువలేని ఘట్టమని వివరించింది. 'సొంతగడ్డపై నన్ను ఎంతగానో అభిమానించే ఫ్యాన్స్ మధ్య తుది మ్యాచ్‌తో కెరీర్‌కు వీడ్కోలు పలకాలని ఎంతోగానో కోరుకున్నా. గొప్ప ప్రయాణాన్ని పూర్తి చేసుకొని మొదలెట్టిన చోటికి వచ్చానని' సానియా పేర్కొన్నారు.

### సానియా కెరీర్ పట్ల సంతృప్తిగా ఉన్నా : సానియా తండ్రి ఇమ్రాన్ మీర్జా

సానియా 20 ఏళ్ల కెరీర్‌తో సంతృప్తిగా ఉన్నానని సానియా తండ్రి ఇమ్రాన్ మీర్జా అన్నారు. సానియా ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. సరైన ఇన్ఫ్రాస్ట్రక్షర్ లేకపోవడంతో టెన్నిస్‌లో మరో సానియా రాలేకపోయిందన్నారు. సానియా భవిష్యత్ గురించి ఆమెనే ఆలోచించుకుంటుందని చెప్పారు. సానియా అకాడమీ ద్వారా మరి కొంతమంది టెన్నిస్ ప్లేయర్లను తీసుకొస్తదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# 'సంగీతామృత వర్షిణి' ఆవిష్కరణ

**సైఫాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:**
తెలుగు భాషా సంస్కృతి సౌజన్యంతో కిన్నెర ఆర్ట్స్ థియెటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త పి.శ్రీరాములు రచించిన 'సంగీతామృత వర్షిణి' అనే పుస్తకాన్ని రవీంద్రభారతిలో ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.అన్నవరపు రామస్వామి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకం ఎంతో బాగుందని, అందరు చదవదగ్గ పుస్తకమన్నారు. శ్రీరాములు రచించిన సంగీతామృత వర్షిణి అద్భుతంగా సరళమైన భాషలో ఉందని అందరికి సులభంగా అర్దమతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, ప్రముఖ గేయ రచియిత కలగా కృష్ణమోహన్, ప్రముఖ సంగీత విద్యాంసురాలు శేషులత, ప్రముఖ రచయిత సుందరసాయి తదితరులు పాల్గొన్నారు.




# సాత్విక్ నార్సింగి శ్రీచైతన్య కళాశాల విద్యార్థి కాదు

## అడ్మిషన్ ఒక కళాశాలలో... చదువులు మరో కళాశాలలో...

**నార్సింగి, మార్చి 5 ప్రభాతవార్త :**
నార్సింగి శ్రీచైతన్య కళాశాల యాజమాన్యం, సిబ్బంది లీలలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. గత వారం ఇదే కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న సాత్విక్ అడ్మిన్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, వార్డెన్ నలుగురూ నిత్యం నన్ను కొడుతున్నారని, బూతులు తిడుతున్నారని, వీరి టార్చర్‌ను భరించలేకనే ఆత్మహత్యకు పాల్పడుతున్నానని, వీరి నలుగురిని కఠినంగా శిక్షించాలని తన సూసైడ్ నోట్‌లో స్పష్టంగా రాసుకున్నాడు. సూసైడ్ రిపోర్టు ఆధారంగానే పోలీసులు ఆ నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది. సాత్విక్ ఆత్మహత్యపై సమగ్రమైన విచారణ జరిపించి రిపోర్టు ఇవ్వాలని ఇంటర్ బోర్డు ఓ కమిటీని వేసింది. ఈ కమిటీ ప్రతినిధులు నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలను సందర్శించి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందరితో మాట్లాడారు. దీంతో నార్సింగి శ్రీచైతన్య కళాశాలలో సాత్విక్ చదువుతున్నట్లు లేదని, మరో శాఖలో అడ్మిషన్ ఇచ్చి ఇక్కడ చదివిస్తున్నట్లు తమ విచారణలో అధికారులు తెలుసుకున్నట్లు సమాచారం. కార్పోరేట్ కళాశాలలు చాలా వరకు అడ్మిషన్ ఒక కళాశాల పేరుపై ఇచ్చి మరో ప్రాంతంలోని తమ కళాశాలల్లో చదివిస్తున్నట్లు మా విచారణలో స్పష్టమైందని, ఈ విషయంపై ఉన్నతాధికారులకు సమగ్రమైన రిపోర్టును ఇవ్వబోతున్నట్లు తెలిసింది. ఈ విషయంపై విచారణ కమిటీ సాత్విక్ తల్లిదండ్రులను కూడా విచారిస్తే తమకు నార్సింగి కళాశాల పేరుపైనే అడ్మిషన్ ఇస్తున్నట్లు రశీదు కూడా ఇచ్చారని తెలిపినట్లు సమాచారం. నార్సింగి శ్రీచైతన్య కళాశాలలో విద్యార్థులను వేధిస్తున్న మాట వాస్తవమేనని కమిటీ నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. వందలాది మంది విద్యార్థులను ఓ బడా అపార్టుమెంట్ తీసుకొని ఇరుకైన గదుల్లో ఖైదీల్లా బంధీ చేసి 12.నుంచి 14.గంటల పాటు చదువాలని ఒత్తిడి చేయడం, సరైన మార్కులు రాని వారికి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన బాధ్యతను మరిచి భౌతిక దాడులు చేయడం, కించపరిచేలా దూషించడం దారుణమైన విషయమని విద్యావంతులు మండి పడుతున్నారు. అహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠ్యాంశాలు బోధించి, వారికి రోజులో కనీసం గంట సమయం ఆటలు ఆడుకునే వెసలు బాటు కల్పిస్తే శారీరక, మానసిక ఉల్లాసం పొంది ఉత్సాహంగా చదువుకునే అవకాశం ఉందని, చదువు ఒక్కటే జీవితమని, చదువు లేకపోతే జీవితం లేదన్న భయం, భ్రమల్లో విద్యార్థులను ఉంచడం సరైంది కాదన్న అభిప్రాయాలు వస్తున్నాయి. ఇంటర్ బోర్డు అధికారులు, తెలంగాణ విద్యాశాఖ ఈ అంశంపై ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

# రాజ్‌భవన్, ప్రగతిభవన్ ఆదిపత్య రాజకీయాలతో తెలంగాణ పౌర సమాజానికి నష్టం

**సైఫాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:**
రాజ్‌భవన్, ప్రగతిభవన్ ఆదిపత్య రాజకీయాలవల్ల తెలంగాణ సమాజానికి తీవ్ర నష్టం జరుగుతున్నదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కార్యాలయం, రాజ్‌భవన్ కార్యాలయాల వద్ద జరుగుతున్న అగాధం వల్ల తెలంగాణ ప్రజలు ఆనేక అంశాలపై నష్టపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు జరగవలసిన సిఎం కార్యాలయంలో బిఆర్ఎస్ రాజకీయ కార్యకలాపాలకు వేదికైందని ఆరోపించారు. రాజ్యాంగ ప్రకారం రాష్ట్ర ప్రతినిధిగా ఉండాల్సిన గవర్నర్ కేంద్ర బిజెపికి రాజకీయ ప్రతినిధిగా వ్యవహరించడం తగదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఉభయ వర్గాల మధ్య ఏర్పడిన రాజకీయ సంక్షోభవం వల్ల తెలంగాణ పౌర సమాజానికి తీరని శాపంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలోని వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం రాజ్‌భవన్, ప్రగతిభవన్ శ్రద్ధచూపకుండా కేవలం రాజకీయ నిందారోపణలకు వేదికగా మారిందన్నారు. తెలంగాణ ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, వ్యవసాయ, నీటిపారుదల, విద్యా, ఉద్యోగ, కార్మికుల, వివిధ కులాల వృత్తుల అంశాలపైన ప్రదానంగా దళిత బహుజన వర్గాల రాజ్యాంగ హక్కులు అమలు పట్ల ఉభయ వర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అసెంబ్లీ అమోదించిన పలు బిల్లులను సక్రమంగా రూపొందించకపోవడం వల్ల, ఈ బిల్లులపై తగిన సూచనలు రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు చేయకపోవడం వల్ల ప్రజా ప్రయోజనకర బిల్లులు అమోదం చెందలేదన్నారు. ఈ పరిస్థితుల్లో పాలన సంక్షోభంలోకి వెళ్లిందని, రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జోక్యం చేసుకుని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని, గవర్నర్‌ను రీకాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ వరం



బాధితుడికి చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :** నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ పథకం వరంగా మారిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూరం గ్రామానికి చెందిన బూషమోని మోహన్‌కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 53వేల ఐదు వందల రూపాయల చెక్కును శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, వార్డు సభ్యులు శ్రీను,జంగయ్య,గిర,మస్క వెంకటయ్య,మల్లేష్ యాదవ్,బంధులాల్,జంగయ్య,సత్యం గౌడ్,నిరంజన్, శ్రీను,రవి,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్రాయిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రామాణాలు పాటించాలని పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,ఉప సర్పంచ్ అజీజ్,ఎంపిటిసి అంబాజీ ,వార్డు సభ్యులు యాదయ్య,శ్రీను,జంగయ్య,నాయకులు వెంకటయ్య,రాజు, రవి,సుల్తాన్,నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం నిరుపేద కుటుంబానికి చెందిన వి.రాములు గౌడ్,బోదాసు బసవయ్యల ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల ట్రస్ట్ ద్వారా సిమెంట్ ,ఇసుక ఇప్పించారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు,ఉప సర్పంచ్ రవి,సురేందర్,వెంకటయ్య,వార్డు మెంబర్ అసద్ పాండు, నరసింహ, రాములు,జంగయ్య,శంకర్,టి.రవి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త మృతి పట్ల కంట తడిపెట్టిన వీర్లపల్లి



వీర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల బాలయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యం చెబుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ మార్చి5,ప్రభాతవార్త :**

నందిగామ మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త పాలకొండ బాలయ్య గౌడ్ (45),ఆకాల మృతి పట్ల టి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే బాలయ్య గౌడ్ మృతి పార్టీకి తీరని లోటని విచారం వెలిబుచ్చారు.ఈ సందర్భంగా బాలయ్య గౌడ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఆధైర్య పడోద్దు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు.పరామర్శించిన వారిలో వీర్లపల్లి వెంట వీర్లపల్లి సర్పంచ్ తనయుడు సి.నర్సింలు,మాజీ ఎంపిటిసి శేఖర్ గౌడ్,నందిగామ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్,వార్డు మెంబర్లు మల్లేష్,శ్రీశైలం,రాఘవేందర్,ఎం.సుధాకర్ గౌడ్, సి.మల్లేష్,నరేష్,సీతారాం,తదితరులు పాల్గొన్నారు.మృతుడు బాలయ్య గౌడ్,భార్య అరుణమ్మను,తల్లీ సత్యమ్మను,కుమారుడు శ్రవణ్ గౌడ్‌కు వీర్లపల్లి ధైర్యం చెప్పారు.

## వ్యర్థాలతో ప్రాజెక్టు..ప్రశంసాపత్రాల అందజేత



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేశ్, ప్రిన్సిపల్ అనురాధ, డైరెక్టర్ రవికుమార్

**ఘట్‌కేసర్, మార్చి 5, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా 2022-23 సంవత్సరానికి గాను విద్యార్థులు చేసిన ప్రాజెక్టుకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్ మినర్వా గ్రామర్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు వ్యర్థాలతో ప్రాజెక్టు చేయగా మున్సిపల్ స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేశ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. వేస్ట్ మెటీరియల్ నుంచి ప్రాజెక్టు తయారు చేయడానికి విద్యార్థులను ప్రోత్సహించిన ప్రిన్సిపల్ వేల్పుల అనురాధ, డైరెక్టర్ రవికుమార్, టీచర్లను అభినందించారు. విద్యార్థులు అర్షియఅంజుమ్, తమన్నా, వైష్ణవి, శ్రీజ,కె.మేఘ,షహమున్నిసా,రాంచర, సంపత్,అక్షర,హర్షిత, ఎస్.కె. అర్మాన్, అలిషాపర్వీన్‌లు స్వచ్ఛసర్వేక్షణ్ పత్రాలను అందుకున్నారు.



పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును ఆదివారం సందిర్శించిన చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, చేవెళ్ల మండల బిఆర్ఎస్ యువజన నాయకుడు వనం లక్ష్మీకాంత్‌రెడ్డి (చేవెళ్ల - ప్రభాతవార్త)

# రాహుల్ సందేశం ప్రతి ఇంటికి తీసికెళ్దాం

### -కాంగ్రెస్ కార్యకర్తలకు వీర్లపల్లి దిశానిర్దేశం

**నందిగామ మార్చి5,ప్రభాతవార్త :**

దేశాన్ని ఎకం చేసేందుకు కన్యా కుమారి నుండి కశ్మీర్ దాక నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందేశాన్ని ఇంటింటికి చెరవేయడమే కాంగ్రెస్ పాదయాత్ర లక్ష్యమని అందుకు ప్రతి కార్యకర్త ప్రతి ఇంటి గడపగడపకు చెరవేయాలని టిపిసిసి ప్రధాన కార్యకర్శి, షాద్‌నగర్ కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఆదివారం నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో జరిగిన శ్రీ మల్లీఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆయన మామిడిపల్లి కాంగ్రెస్ యువ నాయకుడు నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు..బిజెపి ప్రభుత్వం దేశాన్ని విడగొట్టెందుకు ప్రయత్నిస్తుంటె రాహుల్ గాంధీ నాలుగు వేల కిలోమీటర్లు నడిచి దేశాన్ని ఎకం చేసేందుకు కృషి చేశారన్నారు.డిల్లీలో మోడీ,తెలంగాణలో కెసిఆర్ ప్రజలను అణగతొక్కుతున్నారని,కుల,మత వర్గాల విభేదాలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు.ఎదిఎమైన వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు నడుం బిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు అందె మోహన్,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్,బోమ్మగల్ల నర్సింహ్మ,చిందం నర్సింలు, సీతారాం,సి.మల్లేష్, జంగయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మామిడిపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న వీర్లపల్లీ శంకర్

# ఎన్కేపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఎన్నికలు



**మొయినాబాద్ మార్చి5,ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగా నిర్మాత డా. బాబాసాహేబ్ అంబేద్కర్ లేకుంటే ఈ రోజు మనం లేమని, అడవి జంతువుల కంటే హీనంగా మనను ఈ సమాజం చూసుండేదన్నారు, ఆదివారం మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో అంబేద్కర్ యువనజ సంఘం ఎన్నికలు పెద్ద ఎత్తున జరిగాయి, వందల మంది యువకులు ఓటువేయదానికి ఉత్సాహం చూపించారు, గ్రామంలోని ఎస్సీ పెద్దలందరు కలిసి యువకులను అంబేద్కర్ సిద్దాంతాల వైపు నడవాలని అందుకు మా సహకారం ఎప్పుడు మీకు ఉంటుందని తెలియజేశారు, గ్రామ పెద్దల సమక్షంలో అంబేద్కర్ యుత్ ఎన్నికలు జరిగాయి, అధ్యక్ష పదవి కోసం చేవెళ్ల ప్రశాంత్, యొంగని శివకుమార్ 45 ఓట్ల మెజార్టీతో గెలుపోందారు, ఈ సందర్బంగా శివ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘాల కోసం ఎన్నికలు జరిగే పరిస్థితి ఏర్పడిందంటే అంబేద్కర్ ఎంత మంది మదిలో చిరస్థాయిగా నిలిచారో అర్దమౌతుందన్నారు, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా దన్యవాధాలు తెలుపుతు అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తానని, అంబేద్కర్ యొక్క ఆలోచన విధానంతో ప్రతి ఒక్కరిని తట్టి అంబేద్కర్ సిద్దాంతాల వైపు నడిసిస్తానని ప్రమాణం చేశారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసారు, అధ్యక్షులుగా ఎన్నికైన శివకుమార్‌ను సన్మానించారు, ఉపాధ్యాక్షుడుగా న్యాలట రాజేంద్ర ప్రసాద్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్బంగా పెద్దలు మాట్లాడుతూ పోటి సమయంలో గెలుపోటములు సహజమేనని గెలిచిన వోడినా అందరుకలిస్తేనే అంబేద్కర్ సిద్దాంతాలను ముందుకు తీసుకెళ్తామని, ఇలాగే ప్రతి సారి యువకులంతా ముందుకురావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం యువకులు తధితరులు పాల్గొన్నారు.

# అమ్మోరు తల్లుల దీవెనలు అందరిపై ఉండాలి

### -బోనాల వేడుకల్లో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

**నందిగామ మార్చి5,ప్రభాతవార్త :**

జగజ్జగని అమ్మోరు తల్లుల దీవెనలతో అందరు సంపూర్ణ ఆరోగ్యంతో, ఐష్టఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో ఉండేలా దీవించమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలు అమ్మవారిని వేడుకున్నారు. నందిగామ మండల కేంద్రంలోని 2,3 వార్డులలో ఉన్న ఎల్లమ్మతల్లీ, మైసమ్మ తల్లీ దేవతలకు పూజలు చేశారు.రెండు వార్డులలో సిమెంట్ రోడ్ల నిర్మా ణ సమయంలో అమ్మవారి గుడులను నిర్మించి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

**భక్తిశ్రద్ధలతో బోనాల ఉరేగింపు ...**

కొలిచే భక్తుల కొంగు బంగారమై భక్తుల కొరికలు నెరవేర్చే అమ్మోరు తల్లులకు 2,3 వార్డులో కాలనీ వాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను ఉరేగించారు. గోల్ల కురుమల డోలు మోతలు,పోతురాజుల విన్యాసాలు,ఆటపాటల మధ్య మహిళలు శోభాయమానంగా అందంగా అలంకరించిన బోనాలు ఊరేగించారు.మొదట బోడ్రాయికి పూజలనంతరం ఎల్లమ్మ,మైసమ్మ తల్లులకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.ఈ వేడుకల్లో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య, వార్డు సభ్యులు బి.శ్రీనివాస్ రెడ్డి,ఈశ్వర్ యాదవ్,డైరెక్టర్ దార సురేష్, నాయకులు నెరేళ్ల బాల్ రెడ్డి,గోవు పెంటయ్య,నెహ్రు బాబు,గోవు మల్లేష్,గోవు యాదయ్య,కావలి చంద్రయ్య,గోవు గుంసై గ్రామస్థులు,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బోనాల వేడుకల్లో పాల్గొన్న జడ్పివైస్ చైర్మన్,సర్పంచ్,తదితరులు దృశ్యం

## వైభవంగా చిడతల భజన కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీ కృష్ణ మండలి ఆధ్వర్యంలో చిడతల భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనిఆస్ యాదవ్‌తో పాటు ఐఖ్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి,అర్జున్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.....అంతరించిపోతున్న కళామతల్లీ ఆట పోటీలను గ్రామంలో నిర్వహించడం ఆనందాయకంగా ఉందని ఈ చిరుతల భజన పోటీలను ఆటపాటలతో నిర్వహించడంతో గ్రామ ప్రజలు ఆనందాలతో ,ఉత్సాహాలతో వీరన్నపల్లి గ్రామం వెల్లువిరిసిందని ఆయన అన్నారు.అదే విధంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భజన సభ్యులకు 21వేల రూపాయలతో తయారు చేయించిన చిడుతలను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి లింగం గౌడ్,గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జయ్యమ్మ వెంకటయ్య,మండల టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి నాయకులు కృష్ణయ్య,రేణు రెడ్డి ,శరత్ చంద్ర శర్మ,దేవిడ్,ఎదుల రాజు,గోవర్ధన్ గౌడ్,రాజు గుప్తా,రవి,శివ యాదవ్, మల్లేష్,రవి,శ్రీశైలం ,శ్రీను,సాయి,కృష్ణ,భజన బృందం,గ్రామస్థులు,పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 5,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ గ్రామ పంచాయితీలో ఆదివారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ గూడ వెంకటస్వామి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో గ్రామంలో సిసి రోడ్డు పనులు అధికంగ చేపట్టినటున్ల ఆయన తెలిపారు. గ్రామంలోని ఆయా కాలనీలో సిసి రోడ్లు వేయడం వల్లన కాలనీలు శుబ్రంగ తయారు అవుతున్నాయని, కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, కో ఆప్షన్ మెంబర్ కోనెరు నర్సింగరావు, నాయకులు వెంకటేష్, అజ్మీరి, తదితరులు పాల్గొన్నారు.

### మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడికి త్రుటిలో తప్పిన ప్రమాదం

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హర్యా నాయక్ తండా సర్పంచ్ గోపాల్ నాయక్‌కు శుక్రవారం రాత్రి కడ్తాల్ మండల పరిధిలో 9 గంటలకు కడ్తాల్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరి వెళుతుండగా అడవి పంది ఆకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చేయడంతో కారు అడవి పందికి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.కారులోని బెలూన్లు ఓపెన్ కావడంతో గోపాల్ నాయక్ సురక్షితంగా బయటపడ్డారు,కారు బాగా డ్యామేజ్ అయినది.

## భక్తి భావన అలవర్చుకోవాలి



బీరప్ప దేవాలయం వద్ద ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 5,(ప్రభాతవార్త):**

సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ గ్రామంలోని ఎల్కగూడ గ్రామంలో బీరప్ప జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులందరు ఐఖ్యంగ ఉండి పండుగలు జరుపుకోవాలని సూచించారు. దైవ భక్తి ఉన్నవారు ఇతరులకు హాని తలపెట్టరని తెలిపారు. గ్రామ దేవతలను పూజించాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండి యాదయ్య, రమేష్, రాములు,మాణెయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎక్కువ ఉపాధి కల్పిస్తున్న రంగం రియలేస్టేట్ మాత్రమే

**మొయినాబాద్, మార్చి 5, ప్రభాతవార్త :**

భారత దేశంలో వ్యవసాయం రంగం తరువాత ఎక్కువ ఉపాధినిస్తున్న రంగం రియలేస్టేట్ రంగమే అని, దేశ ఆర్థిక అభివృద్ధికి రియల్ ఎస్టేట్ ఎంతో దోహదపడుతుందని ప్రముఖ లైఫ్ కోచ్ ఏబిఎన్ ఎల్పీ ట్రైనర్ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ సైకాలజీ మరియు రియల్ ఎస్టేట్ ట్రైనింగ్ నాచురోపతి ప్రాక్టీషనర్ ,డా.శివకుమార్ అన్నారు, ఆదివారం మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో మీమాంస వెల్‌నెస్ రిసార్టులో ఈ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా డా. శివకుమార్ మాట్లాడుతూ వృత్తిపరమైన అవగాహన లేక రియల్ రంగంలో స్థిరాస్తి అమ్మకందారుకు కొనుగోలుదారుడికి చాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు, అందుకే రియల్ ఎస్టేట్ రంగంలో సుమారు,17 సంవత్సరాలుగా సుదీర్ఘ అనుభవం ఉండి గత మూడేళ్లుగా వేలాది మందికి రియాల్టీ అమ్మకాలకు సంబంధించిన మార్కెటింగ్ పై వృత్తిపరమైన శిక్షణ ఇస్తున్నానని తెలిపారు. నేను శిక్షణ ఇచ్చిన వారిలో ప్రస్తుతం సుమారుగా 500 మంది విజయవంతంగా వారు రియల్ ఎస్టేట్ సెటిల్‌అయ్యారన్నారు, రియల్‌ఎస్టేట్ మాత్రమే కాకుండా ఆరోగ్యం కోసం అజీజ్‌నగర్ తో పాటు నాగర్‌కర్నూల్, గోవా, తిరుపతిలో మిమాంస వెల్‌నెస్ రిసార్టులు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు, శిక్షణ కార్యాక్రమానికి దాదాపు రెండు రాష్ట్రాల నుండి 2 వేల మంది హాజరయ్యారు,

## బోరు మోటారు ఏర్పాటు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 5,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామం శివారులో గల ఎల్లమ్మ దేవాలయం వద్ద సింగిల్ ఫెజ్ బోరు మోటారును కొందుర్గు మండల జడ్పిటీసి తనయుడు రామకృష్ణ ఏర్పాటు చేశారు. దాదాపు 27వేల వ్యయంతో బోరు మోటారు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దేవాలయం వద్దకు వస్తున్న భక్తుల నీటి ఎద్దడిని తీర్చేందుకు బోరు మోటారు ఏర్పాటు చేసినట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, మల్లయ్య, యాదయ్య, అంజయ్య, శ్రీశైలం, గోపాల్, శేఖర్, ప్రవీన్, కుమార్, యాదగిరి తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈదమ్మతల్లి కల్యాణం



ఈదమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, మార్చి05, ప్రభాతవార్త:**

ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈదమ్మతల్లి మందత కళ్యాణాన్ని ఆదివారం భక్తులు కన్నులపండువగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులుగా ఈదమ్మతల్లి ఆలయం వద్ద ప్రత్యేక ఉత్సవాలు కొనసాగుతున్నాయి. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, గ్రామ సర్పంచ్ శ్రీపాతి రజిత శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఈదమ్మతల్లి మందతను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు జైపాల్‌యాదవ్, శ్రీపాతీలను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ నిట్టనారాయణ, రాంనుంతల సర్పంచ్ సోన శ్రీనునాయక్, గ్రామస్థులు రంగయ్య, వెంకటరామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేశ్‌నాయక్, వడ్డె వెంకటేశ్, విఠాయిపల్లి రమేశ్, పూసలి భాస్కర్, ఆర్కేరవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులమవుతాం

### -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎస్. రాఘవేందర్‌రెడ్డి



**ఆమనగల్లు, మార్చి5, ప్రభాతవార్త:**

ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో గౌడ సామాజిక వర్గం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఎల్లమ్మతల్లి, శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయాల నిర్మాణంలో ఐక్యత ఫౌండేషన్ తమవంతు తోడ్పాటునందిస్తుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే కల్వకుర్తి నియోజకవర్గంలోని పురాతాన దేవాలయాలను అభివృద్ధి పరచడమే కాకుండా నూతన దేవాలయాల నిర్మాణంలో భాగస్వామ్యులమవుతున్నామని వివరించారు. ఆదివారం ఆకుతోటపల్లి గ్రామంలో గౌడ సామాజిక వర్గం చేపట్టిన కాటమయ్య దేవాలయ నిర్మాణ పూజలలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. అంతకు ముందు గౌడ సంఘం తరుపున గ్రామపెద్దలు, మహిళలు సుంకినికి మార్యదపూర్వకంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈమేరకు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సుంకిని రాఘవేందర్‌రెడ్డి కాటమయ్య గుడి నిర్మాణానికి సహకరిస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శేఖర్‌గౌడ్, నరసింహాగౌడ్, వి. రామన్‌గౌడ్, చంద్రమౌళిగౌడ్, వల్లభదాసు తిరుపతయ్యగౌడ్, అంజయ్యగౌడ్, బాలయ్యగౌడ్, జంగయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, కృష్ణగౌడ్, శ్రీనుగౌడ్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో ఫార్మసీ ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ శిక్షణ



ఏయూలో జరిగిన శిక్షణ కార ్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు

**ఘట్‌కేసర్, మార్చి 5, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 27 నుంచి మార్చి 4 వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ ఫార్మసూటికల్ రిసెర్చ్ అండ్ డ్రగ్ డవలప్‌మెంట్ అనే అంశంపై వారం రోజుల పాటు హైబ్రిడ్ పద్దతిలో శిక్షణ తరగతులు నిర ్వహించారు. ఈశిక్షణలో భాగంగా ఫార్మసీ, ఐటీ రంగంలోని ప్రముఖ శాస్త్రవేత్తలు, నిపుణలు, అధ్యాపకులు శిక్షణ అందించారు. ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి మాట్లాడుతూ ఆర్టిపిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగానికి ఫార్మసీ రంగంలో వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎపిటిఐ ఉమెన్స్‌ఫోరమ్ ఈస్ట్ కోఆర్టినేటర్ డాక్టర్ కవితరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ ఎఐ కంప్యూటర్ ఎయిడెడ్ డ్రగ్ డిజైన్ ఇన్ ఫార్మసీ రెసెర్చ్ అనే అంశంపై మాట్లాడారు. రివైవ్ లేఫ్ ఇన్నోవేషన్ సీఈఓ కట్కం ప్రకాష్ ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ 3 డి ప్రింటింగ్ అనే అంశంపై మాట్లాడారు. డాక్టర్ ఎ.ఓ బులేష్, మనోరంజన్‌దాస్, కృష్ణమోహన్, రవికుమార్, సూర్యకాంతం, రాజశేఖర్‌రెడ్డి, దీపికలు పాల్గొని వివిధ కళాశాలల అధ్యాపకులకు శిక్షణ అందించారు. ఈకార్యక్రమంలో ఫార్మసుటికల్ విభాగం అధ్యాపకులు ఆనంద్, మహంతి, స్వప్న, హిమబిందు, రాజేంద్రకుమార్, మౌనిక, ప్రవణ్, నిరిష, స్వేత తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి దేవుని పడకల్‌లో బ్రహ్మోత్సవాలు

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో సోమవారం నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు తెలిపారు.ఈ నెల 6న అభిషేకం,అంకురార్పణ,7న ధ్వజారోహణం పారాయణారులు ప్రారంభం రాత్రికి సింహ వాహన సేన,8న పారాయణాలు హంస వాహనం హోమం హనుమంత వాహనం 9న హోమం గరుడసేన ఎదుర్కోలు మంగళ హారతులు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో 10న అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు,అశ్వ వాహనం,లంక దహనం ప్రభలు తిప్పుట,13న చక్రతీర్థం ఎడ్ల పందెం గుండు లాగుడు పోటీలు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.





దేవునిపడకల్‌లోని దేవాలయం దేవాలయంలోని వెంకటేశ్వర స్వామి విగ్రహాలు